# మనీ పర్సు

★ ఉషా దేవి ★

...చలంగారి నవల చదివి అప్పుడే దీపం ఆర్పేసి పడుకున్నాను. చిన్న కునుకు పట్టింది ఎవరో తలుపు తట్టినట్టు చప్పుడయింది నిద్రలో ఉలిక్కి పడ్డాను. మెలకువ వచ్చింది మెల్లగా రగ్గు మొఖముమీద నుంచి తొలగించి కళ్ళువిప్పాను కొంచెం చలిగావుంది, రాత్రి ఎన్ని గంట లయిందో తెలియదు, కాని 12గం॥ దాటివుంటుంది నాగది నిశ్శబ్దంగా వుంది బయట దట్టంగా చీకటి మంచుతో పెనవేసుకుంది, ఊరంతా గాఢ నిద్రా పరవశలో నున్నది. ఇంత రాత్రిప్పుడు నన్నెవరు పిలుస్తారా అని అనుమానం వెంటనే భయం వేసింది దెయ్యాలంటే నాకు ఒక పిచ్చినమ్మకం కొంపతీసి దెయ్యం కాదు కదా! మళ్లీ తలుపు తట్టినట్టు చప్పుడు "రామం రామం"

అరే! నాపేరుకూడ పెట్టి పిలుస్తున్నటున్నాడే ఎవరయి ఉండవచ్చునని నా ఆలోచన భాస్కరం ఇంత రాత్రివేళ రాడు వాడు నాకంటే అసలేపిరికి, ఇంతకీ వాడింత రాత్రివేళ నాదగ్గరకి రావడానికి ఏమవుసరముంటుంది?

ప్రక్క ఇంటి ఆయన ఏమిటి చెప్మా ఆయన భార్యకు వంట్లో బాగులేదు. డాక్టరుని పిలుచుకుని రమ్మంటాడు. ఒంటరిగా డాక్టరు ఇంటికి వెళ్ల లేను. అనుకుని జోరుగా ముసుగు తన్ని పడు కున్నాను.

మళ్లీ చిన్న ఆశారేఖ పొడమింది, ఎదురింటి ప్లీడరుగారి అమ్మాయేమో అని రగ్గు ప్రక్కకు త్రోసి తీయటి ఆలోచనలలో పడ్డాను,

"టక్! టక్! రామం! తలుపు తీయరా, అరగంట అయింది చలిలో నిలబడిపోయి" ఈమాట కంఠంగంభీరంగా వుంది ఆడగొంతుక మాత్రంకాదు నిశ్చయంగా,

రగ్గు తొలగించడం మూలాన్నో, భయం చేతనో, ఒళ్లంతా ఒక్కసారి జలదరించింది, లేచి మంచంమీద కూర్చున్నాను.

"నేను గోపాలాన్ని, ఒరే రామం"

"ఆ! గోపాలం చచ్చిపోయిన గోపాలం తిరిగి ఎలావచ్చాడు? నిజంగా దెయ్యమే అయి వుండాలి" ఈ ఆలోచన నా మెదడులోంచి ఒక్కసారి దూసుకుపోయే సరికి నాగుండె ఆగిపోయిందేమో అనుకున్నాను నా కాళ్లు చేతులు వణక నారంభిం చేయి ఆ సామంచంలోనే కూరి పోయేను

టక్! టక్! టక్! మరలా తలుపుమీదచప్పుడు.

ఈ మాటు కొంచెంధైర్యం తెచ్చుకున్నాను. తలుపు తెరవదలచుకున్నాను, తిన్నగా అడుగులు వేసుకుంటూ తలుపుదగరకిచేరాను. తలుపుకికన్నం అయినాలేదు బయట చూడడానికి తలుపు ప్రక్కగా నిలబడి తిన్నగా గడియతీశాను. తలుపు చఛాలుమని తెరచుకుంది నేను తలుపు ప్రక్కనే చతికిల బడి పోయాను.

గోపాలం! తిన్నగ వెళ్లి మంచంమీద కూర్చు న్నాడు నావేపు వింతగా నవ్వుతూ చూసేడు నిలువునా నా ప్రాణాలెగిరిపోయాయి. నిజంగా గోపాలమే!!

"ఏమిట్రా అక్కడ కూర్చుండి, తేరి పార చూస్తున్నావు. నేనేం దెయ్యాన్ని, భూతాన్ని అను కుంటున్నావా" అని నవ్వాడు.

వాడన్నమాటలు నిజమో అబద్ధమో నాకు తెలియలేదు నిజంగా నీవు గోపాలంవేనా అని అడిగేద్దామను కున్నాను, కాని ఏమనుకుంటాడో! కాని ఏమయితే అవుతుంది అని అడిగాను.

గోపాలం పకాలున నవ్వి "నీ వుద్దేశమేమిటి" అన్నాడు.

ఈమధ్య రైలుప్రమాదంలో నీవు చచ్చిపోయా వన్నారే! ఇప్పుడెలా బ్రతికొచ్చావు?" అన్నాడు

"అదా నీ అనుమానం, ఒరి వెర్రివాడా! అందులోనే వుంది గమ్మత్తు"

"అంటే"

అసలు సంగతి ఇది. "ప్రమాదానికి ఓ పావు గంట ముందు ఎవడో నా పర్సు కొట్టేశాడు. మరి ఆపర్సులోనేగా నాఎడ్రెస్ ఉంటా! అది చూసేవాళ్లలా ఒట్టి చేశారు అన్నాడు పోయిన పర్సుకు లక్షనమస్కారాలర్పిస్తూ.

నా హృదయభారం తగ్గి ఒక్క ఊపున మంచంమీదికి వాడిప్రక్కగా ఎగిరి పడాను.